మూలుగా మంచిమనిషివలె నున్నది. విశ్వంకాళ్ళి పోయినాడు. మరల పిచ్చి లేచింది. అంతవాళ్ళూ తా, మనస్సే ప్రధాన మనీన్నీ, జాతిభేదము లుండనక్కర్లేదనీన్నీ, పెండ్లి చేసుకుంటే బాలింకి నిచ్చేరనాననీన్నీ, కబురంపినారు, విశ్వం కండ్లార “న...ం...ఘు...ం, అన్న అక్షరాలు చూచి నట్లు ధిక్కరించాడు వాళ్ళప్రార్థన. యేమిచేయు టకు తోచక మార్గామధ్యములో నామెను విడిచి వెళ్ళిపోయినారు. ఆమెపోయి విశ్వంకాళ్లు వేళ్ళు పట్టి బ్రతిమాలింది దీనంగా వేడింది నన్ను వేరు గానుంచియైనా ప్రేమింపమన్నది, అల్లరిభరింప లేక ప్రేమనువీడి గుండె దిట్టంచేసుకొని ఆమెప్రా ర్థన తిరస్కరించేడు. కంటికి నేలకు ఒకేధారగా ఏడ్చి మరల వేడింది. గట్టిగా తన్ని యింటిలో నికిపోయి గడియవేశాడు. అయ్యో యెంతకఠిన హృదయమైనది! కవులకు కఠినహృదయ ముండ దని లోకులు నుడువుదురే! కాలం మంచిదికా దంటారా! “కాలము మంచిదిగాదన నేలా? జగమెప్పుడొక్కటే యుగమందున్, కాలో నిజ మెరిగిన సంశీలుండైనన్......” పండితులు కవులు తుదకు చదువరులూ పూహించుకోవల సినదే. ఆతాపుతో ఆమెపడిపోయినది తలకు పెద్దదెబ్బతగిలి నెత్తురువరదయై శరీరమంతా తడు పుచున్నది. సిగముడి వాడ లోకబాంధవుడీ దృశ్యము చూడలేక అప్పుడే పశ్చిమదిశ ప్రవే శించినాడు చీకటి బాగుగా క్రమ్మినది చిన్నచి నుకులుకూడా పడుచున్నవి ఆమె పరుగెత్తుచు న్నది యిదంతయు మావిశ్వంచూచి కండ్లవెంట నీరుగార బుద్ధిమరల్చుకొని వెంటపడ్డాడు, ఆమె అలాగుపోయి మాయమైంది చూచినా కనుపించ కుండినందులకు విచారించి యింటికివచ్చి పక్క చేరాడు, తెల్లవారినమా నిద్దురపట్టలేదు. ఉద యం తొమ్మిదో ఘంటవరకి ఊరురెళ్ళ బలసిన మెరక నూతిదగ్గరకు చాలమంది పోయి చూచు చున్నారు విశ్వాకూడా వెళ్ళికు చూచి హా! యని నేలపడ్డాడు అందరూ యింటికి తీసుకొని వచ్చారు స్మృతి తెచ్చుకొని అపవిత్ర దేహాన్ని తలంచుకొని, తెలిసి తెగకోసిన యావజ్జలపే ప్ర మను తలంచి దుఃఖించి హృదయాన్ని తిట్టుకొని పశ్చాత్తాప పడి కొలదిగంటలలోనే ఆమెనుచేరి ఆమె మనస్సు శాంతిచేశాడు. యిది గాథాను రాగమని నేనుగ్రహింప గలిగేను.

(అటువంటివారి కంకితం)

తప్పులులేని కవిత్వము
ముప్పున బడరాని తనువు, ముదనృతంబున్
గప్పని ప్రసంగముండునె
చెప్పితినిది కవులు కరుణసేయగవలయున్

(అందరికి క్షమాపణ కోరుచున్నాను)

# బొజ్జయ్యదాసు భోగం

నడిమింటి గుపస్వామిగారు.

## క

‘నవ్వులతోట’ వారి శంకరం తాతగారిని జూచి, బొజ్జయ్యదాసుగారిని చూడక్కర్లే. అన్ని విషయాల్లోను అతనికీ ఇతనికీ అణుమాత్రం తార తమ్యములేదని చెప్పొచ్చు. కాని ఒక్క విషయం లో దాసుగారు, శంకరం తాతని మించేరు ఏమిటంటారా! శంకరం తాత బొజ్జ బిందెలా గుంటే, యితండిజాడీలాగుంటుంది. అంతే! దాసు గారి తక్కిన అవయవాలన్నీ బొజ్జకనుగుణ్యంగా ఉన్నాయి! మనిషి అజానుబాహుడు! మాంచి

భీకరవిగ్రహములెండి ! మొత్తంమీద డబుల్ పన్నా! పొరపాటు త్రిబుల్ అనొచ్చు. అసలు పేరేమిటోగాని, యితన్ని బొజ్జయ్యదాసనే పిలవటం మామూలు ప్రతివారికిన్నీ..........

దాసుగారిది ఫలానావూరు, ఫలానాపల్లె లేకపోతే ఫలానాయిల్లు యింతఆస్తి అని చెప్పటానికేమీ అవకాశం చాలదు. పోనీ తీరామూసి ఎవరైనా పెంకిఘటాలు కొనుక్కొచ్చన్ను వేశారా అంటే చచ్చేరన్నమాటే! 'ఏవూరంటే!' అతను తడుముకోకుండా, 'యేవూర్లోవుంటే ఆవూరే' అని జవాబిస్తాడు. పెద్దలూ, పిన్నలూ అందరూ అతనికొకటే... ... ...

'కాసుగ్గతిలేదు నూటికి ఫరవాలేదు.' అన్న మచ్చు దాసుగారిది. ఒక్కకథ చెప్పేడంటే అతను తెచ్చేడబ్బు ఎవరుతినను, కథ బాగున్నా. బాగు లేకపోయినా వెంకటేశ్వర్లు ముడుపులా నూటపదహార్లు చెల్లించాలన్నమాటే. లేకపోతే నోటితడాకాలు బయలుదేరుతాయి! ఆసుకవిత్వాలు అమల్లోకొస్తాయి! భట్టుమూర్తి ప్రత్యక్షమవుతాడు. ఇతని Main idea ఏమంటే వెళ్లిన చోటికి వెళ్లరాదని!............

మీకో అనుమానం తట్టొచ్చు! 'దేశద్రిమ్మరి కింతసొమ్మెందు' కని. అందులోనూ బ్రహ్మచారి నిజమే! కాని భోజనం బకాసురుణ్ణి తీసిపోడన్న సంగతిచెప్తే అనుమాననివృత్తి అవుతుంది. అదీకాక దయాపరుడులెండి. ఎవరయినాచేయిజాపితే కనీసం పదిరూపాయలకు తక్కువ ముట్టజెప్పడు! ఇదీ యితని 'ఆటోబయాగ్రఫీ.'

౩

పట్నాల్లోనూ, పల్లెల్లోనూ దాసుగారిపేరు మారుమోగుతూందని మావూరివారూనూ, పక్కగ్రామంలో దాసుగారుంటే కబురెట్టారు, "వచ్చి మాగ్రామం పావనం చేయవలసిందని!" అంచేత ఆరోజున చాలా హడావిడిగా ఉన్నాం! దాసుగారి రాకకు ఎదురుజూస్తూ! ఏయింట్లో జూచినా దాసుగారిమీద గుసగుసలే. ఏబండి గంటలు చప్పుడయినా అదుగో దాసుగారొస్తున్నారనే! చాలాహడావిడిగా ఉంది. సంక్రాంతి పండగలా! ప్రతీపాకలో పీకమిటీలే! ఓసంగతి చెప్పటం మరచేను! దాసుగారికి అద్యాన్నగా అయిదుపనులు పంపేలెండి!... ...

ఇంతలో ఆర్డినరీ బండికి అయిదు తడవలు పెద్దదైన ఓబండీ, దానికితగినయెద్దులూ ఎద్దులకు తగిన గంటలూ గంటలకుతగిన మువ్వలూ వాటన్నిటికితగిన బండీనాయుడు వస్తూన్నట్టు గోచరించింది. 'అదుగో దాసుగారొస్తున్నా'రంటూ, నేనూ, పదిమంది పెద్దలూ ఎదురెళ్ళాం! బండీ కూడా మమ్మల్ని సమీపించింది. లోపల విగ్రహాన్నిజూచి అతనినేదాసుగారని, 'దాసుగారూ! నమోన్నమః' అంటూ నమస్కారబాణంవదిలేను. దాన్నే Follow అయ్యేరు మావాళ్లు! దాసుగారు నావైపు చాలాతీవిగా చూసి, బొజ్జతడుముకుంటూ, 'కుశలీభవ' అన్నారు.......

ఇంతలో గ్రామం చేరుకున్నాం! దాసుగారికి అంతకుముందే శుభ్రంచేసిన యిల్లును బసకిచ్చేం! అందులో వేంచేశారు దాసుగారు! వెంటనే నన్ను పిలచి 'అయ్యా! తమరేనా వెంకటాద్రిగారు' అన్నారు దాసుగారు. నేను 'చిత్తం' అన్నా. 'అయితే రావుగారూ దయయుంచి మాకు శేర్లపాలు తెప్పిస్తురూ చాలావేళయిపోయింది' అన్నారు దాసుగారు.

అదివినగానే గుండెల్లో రాయి పడ్డట్టయింది నాకు. ఆశ్చర్యంవేసింది 'ఒక్కమనిషికి [illegible]ను శేర్లా' అని, 'తప్పదురా' అని వెంటనే అర్ధ

153

ఇచ్చేసరికల్లా, అరగంటయ్యేసరికి చిక్కనిపాలు నాలుగు శేర్లొచ్చాయి.

రావు:—'చిత్రం!"

(ఘ)

సుబ్బమ్మ:—'అవునే వెంకక్కా! ఇవాళమన భజనకు దాసుగారొస్తారుటే! కబురొచ్చిందే!"

వెంక:—ఆ! నిజమే! ఎంత అదృష్టవంతులమే! అతను చాలాభక్తుడటే!

రామమ్మ:— చూశావా! మనభజనంటే తక్కువనుకున్నావా యేమిటో! కాని దాసుగారు గొప్పవిగ్రహమే"

వెంక—"భజనకు దాసుగారొస్తున్నారుకదా! ప్రసాదం యేమిటో నిర్ణయించారా!"

సు:—"ఇప్పుడా! నీకన్న ముందే మేమూఅనుకున్నాం! లాడూలూ, పాలబిళ్లలు, చక్రపొంగలి, అరటిపళ్లు, కొబ్బరికోరు, పంచామృతాలు!"

రా:—"భేష్! చాలా దివ్యంగాయున్నాయి. నేటిరాత్రిభజన మహాబాగా జరుగుతుందనుకుంటా! ఇంతకీదాసుగారి పేరురాశి! ఆయనెంత చల్లనివారో! అవునో నీకోసంగతి తెలుసా!"

వెం_సు:—(ఆతృతతో) "ఏమిటో! ఏవింతేనా నువ్వే తీసుకురావాలి!"

రా:—"అతనుపుట్టు బ్రహ్మచారిటమ్మా!"

సు:—"అబ్బా! చూశావా! అతని నీమం, నిష్ఠానూ! ఆలాటివారిని సేవిస్తే యేదో యింతముక్తి కలుగుతుంది!"

వెం:—"సుబ్బక్కా! ఎలాగైనా యివాళరాత్రి 10, 11 గంటలవరకు భజనచెయ్యాలో! దాసుగారి కీర్తనలన్నీ శ్రద్ధగా వినాలి! నీవు తూత్రిం వేగం రావాలి సుమ్మా! అప్పుడే మనకు ఫలహారాలకు వేళయిపోయింది! లేండి!"

సు:—"తాళాలు నాదగ్గరే ఉన్నాయిగా! నే ముందురాకపోతే నువ్వావస్తావు! రామక్కా! మరచిపోకుమా! వేగం రా! లెండిపోదాం! టైం (Time) అయిపోయింది!"

ఙ

రాత్రి ఏడున్నరయింది. స్త్రీభక్తసమాజంవారు తలోకరు తలోపనిలోనూ మునిగిపోయారు. చాపలు పరవటం కొందరూ, తివాసీలు వెయ్యటం కొందరూ, పటాలు సర్దటం కొందరూ, గంధం తీయటం కొందరూ, పువ్వులు తేవటం యిత్యాది పనుల్లో మునిగిపోయారు...

అప్పటినుంచే దాసుగారు భజనకొస్తారంటూ ఒక్కొక్కరేవస్తూన్నారు. Young widows, Old hags, ముసలిముత్తైదువలు, బర్మాముళ్లవారు, వాలుజడలవారు, చెంపపిన్నులవారు, పైటపిన్నులవారు, ఎడంపాపిటవారు, మధ్యపాపిటవారు, లోలక్కులవారు, కుడిపైటవారు, కాళ్లపట్టీలవారు, మెళ్లోగొలుసులవారు, కళ్లద్దాలవారు, తాంబూలాలవారు, పరికిణీకబ్బాలవారు వక్రచూపులవారు, పొట్టరవికలవారు, పాదరక్షలవారు, ఫేసుపౌడరువారు, హేండ్కర్చీఫులవారు, బావిళీలవారు, ఓ–ఒకరేంటి యిసుకవేసినా రాలకుండావచ్చేరు. వచ్చినవారంతా భక్తితో, భయానికో, యిచ్ఛకానికో, నామోషికకో, దెబ్బతారనో తెచ్చేరు చాలామట్టుకు దేవునికని కొబ్బరికాయలు, అరటిపళ్లు వగైరా.........

స్త్రీజన సమూహంతో సభ కిలకిలలాడుతూంది. రామక్క, సుబ్బక్క, వెంకక్క, సోమక్కలే భజనప్రముఖులు. వచ్చినవారినంతా తగ్గ

ట్టుగా మర్యాదచేశారు. ఒకేసారాల 'క్రీ' మని హార్మనీసుశ్రుతి వేశారు. తాళాలుచప్పుడు చేయటం ఆరంభం అయింది—. ఇంతలో దాసుగారు పట్టుపంచపింజకట్టు, మెళ్లో రుద్రాక్షతావలం, మొలకో శేలాం వాణీకట్టు, చేతుల్లో తాళాలు, నొసట విభూతి. కేవలం బ్రహ్మదేవుడిలావచ్చి సభ నలంకరించేరు.

వచ్చిరావడంతోనే నమస్కారాలు అన్నీ అయినాయి. దాసుగారు హార్మనీదగ్గర కూర్చొని విఘ్నేశ్వర స్తవం! "ఓరోరిగణపతిరా!" అంటూ మొత్తుకొని, రాగయుక్తంగా, రమణీయంగా, బుర్రను, బొజ్జను, చేతులనూ ఊపుతూ, మాంచిధాటీగా పాడుతున్నారు. కిక్కురుమనకుండా ఉంది సభ......

వెంటనే సుబ్బమ్మలేది గులాబీపూలతో గూర్చిన దండని అతని మెళ్లో వేసింది. దాసుగారు బొజ్జనూపుతూ, మెడవంచేరు......

భజన ఆరంభం అయింది. తాళాలు, చప్పట్ల ఘోష జాస్తీగాయింది. అందరూ దాసుగారన్న ముక్కనే Repeat చేస్తూన్నారు. చాల దివ్యంగాజరుగుచున్నది యింద్రసభలోలా. దాసుగారు పాడినపాట పాడకుండా పాటలు దంచేస్తూన్నారు. గుక్క తిరక్కుండా, రామక్క, సుబ్బక్క సంతోషానికి మేరయేలేదు. (వీడో సెట్‌గా మరేం పని!)......



ఈసమయంలో దాసుగారు 'రామ, రామ, రామ సీతా!' అని మొత్తుకున్నారు. 'రామ, రామ' అంటూ క్రమంగా లేస్తున్నారు. శరీరమ్మీద చైతన్యం లేదు. 'రామ, రామ, రామ సీత' యంటూ రెండుచేతుల్లో తాళాలు వాయిస్తూ చిందులుతొక్కుచున్నారు. రామక్క వగైరా అక్కలు దాసుగారిసంగతి సందర్భం చూచేరు. 'అయ్యో! దాసుగారికి రాముడు

పట్టెడరోయ్! కర్పూరం పళ్లెంలో వేసి తెండి! వేగం హారతివ్వాలి!' అంటూ హారతినిచ్చేరు. దాసుగారు పడిపోతారేమో అని బెంగచేత, అతన్ని తమచేతుల్తో గట్టి పట్టుకున్నారు. పాటలు జాస్తీ అయేయి. అంతం లేదు. అతని ధాటీకి వారిద్దరూ ఆగలేనిసంగతిజూచి వెంకక్క, సోమక్క యిద్దరూ అతని నడుం పట్టుకొని "మహా ప్రభో! మాతప్పులు క్షమించండి! శ్రీరామచంద్రమూర్తీ! దీనదయాళో!' అంటూ హారతి నివ్వటం మళ్లా మొదలెట్టారు. నలుగురక్కలమధ్యను భొజ్జయ్యదాసు నృత్యం ఆరంభించేడు. ఒక్కొక్కమారు ఒక్కొక్కరిమీదకు జోగుతున్నాడు. హారతులు రిపీటెడ్‌గా యిస్తున్నారు. నైవేద్యం జరిగించి, దాసుగార్కి నలుగురుపట్టుకొని లాడూలు, పాలబిళ్లలూ వగైరా అర్పితం చేశారు. అవి నముల్తూ దాసు చిందులుతొక్కుతూ, 'గోవిందరాం, రాం! గోపాలహరి, హరి!' అని మొదలెట్టేడు. ఏమీతగ్గలే. ఒక్కమారు నలుగురూ, అతను మహానుభావుడనుకొని, అతన్ని కౌగలించుకొని, "మాతప్పులు క్షమించుతండ్రీగా!" అనుచూ అతనితోపాటు నృత్యం ఆరంభించేరు సభవారి ఆశ్చర్యానికి మేరయేలేదు. 'ఆహా! వారిదే అదృష్టం! వైధవలం! ఎప్పుడూ చాకిరీయే! మనకను' కొని వారివైపు అలాగేచూస్తూ "గోవిందరాం, రాం!" అని ప్రారంభించేరు...

దాసుగారు ఆవలింతలుకొట్టేరు. అది కనిపెట్టి రామక్క 'దేవుడికిని ద్రోస్తున్నారరోయి! పట్టెమంచం వేయండి! లేకపోతే ఆగ్రహించనస్తుంది!' అనడమే తడవుగా పట్టెమంచం, నాలుగు పరుపుల్తోసహా హాజరయింది. నలుగురూ దాసుగారిని పట్టుకొని, దానిపైని పడుకోబెట్టి ఓలయి దునిమపాలు విసిరేరు. మిగిలిన ప్రసాదాన్ని అందరికీ పంచిపెట్టి, ఎవరియిండ్లకువారు దారితీసేరు, భజనకబుర్లు చెప్పుకుంటూనూ......

(చ)

తెల్లవారింది. నలుగురక్కలూ వేగం దాసుగారున్న దగ్గరకువచ్చేరు. కాని పాపం! దాసుగారు కనపడటం లే! వారికి మితిలేనిదుఃఖం ముంచుకొచ్చింది. "అమ్మో! దాసుగారికి కోపం వచ్చిందికామోలును! చెప్పకుండా పోయారు! యెంతపాపిష్టులం! అత నంతకష్టపడి భజన చేసారు! అతని ఋణం తీర్చలేం. ఇక నావ్యక్తి జనపట్టం మళ్లాదుర్లభం! అయ్యో వెంకక్కా! అభజన, అనృత్యం ఇంకా కళ్లకికట్టినలాగే ఉందే!" అంటూ ఒకరికొకరు వాపోసేరు—

పూర్తిగా తెల్లారింది. నేమంచంమీంచి లేచేసరికల్లా రాత్రిభజనముచ్చట Wire less గా వచ్చింది. సంగతి, సందర్భాలు పూర్తిగా అవగాహన అయినాయ్! మళ్లా ఆలోచించి 'యిదేమిటో ఆనలుగురి Young widows మధ్యనృత్యం, ఆఫలహారం, పట్టెమంచంమీద పండుకోటం యికంతాచూస్తే యేదో దొంగదాసులావున్నాడు, మళ్లాబ్రహ్మచారిట! భోగాలు జాస్తీగాయున్నాయి! అంచేతే వీడువెళ్లి నవ్వూరువెళ్లండన్నారు. వెళితే వందమూర్ఖోలీలవనా. కాసి మంచెత్తేడు అనుకొని దాసుగారున్నారేమో, నాలుగు తడాకాలుతియ్యాలి మరెప్పుడు యీలాంటిపన్లుచేయకుండా' అని Enquiry చేస్తే యెక్కడకూడా పికర్లేకుండా పరారైనాడని కబురు.

'ఎత్తుమీదనున్నవారు దొరుకుతారా!' అని అనుకొని యీ Story అల్లాప్రకటించే. మీకా భొజ్జయ్యదాసుగారు కనబడితే Wire చేయండేం మరచిపోకుండా! ఈశ్రమయిచ్చినందులకు క్షమించండి! శలవ్!!! గుడ్ బై (Good Bye)

(కల్పితము.)